క్లుప్తంగా

'కాంగ్రెస్‌కు చేవ లేదు.. బీజేపీకి దిక్కేలేదు'



స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీకి చేవలేదని, బీజేపీకి తెలంగాణలో దిక్కు లేదని ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ ఘన్‌పూర్ అసెంబ్లీ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మొత్తం రూ.76.43 లక్షల కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రొసీడింగ్ పత్రాలు, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహకారంతో ముందుకు వెళ్తానన్నారు. తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. జెడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, నాయకులు సీహెచ్.నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్నగుప్తా, శంకర్, సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చర్చి అభివృద్ధికి రూ. 50 వేలు మంజూరు

చిల్పూరు: ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గ్రామంలోని చర్చి అభివృద్ధికి రూ. 50 వేలు మంజూరు చేసినట్లు బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ మారపాక ఇసాక్ తెలిపారు. మండలంలోని కృష్ణాజీగూడెంలో ఆదివారం పునీత చిన్న తెరీసమ్మ చర్చి ఆవరణలో ప్రొసీడింగ్ కాపీని విచారణ గురువుకు అందజేశారు.

ప్రొసీడింగ్ కాపీల అందజేత

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ముదిరాజ్ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మొదటి విడత రూ.5 లక్షల నిధులు మంజూరు చేసి సంబంధిత ప్రొసీడింగ్ కాపీని అందజేసినట్లు ముదిరాజ్ కులస్తులు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు జ్యోతి రజిత యాకయ్య ఉన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు సహకరించాలి

చిల్పూరు: నవంబర్ 22 నుంచి 24 వరకు గ్రామంలో నిర్వహించే బొడ్రాయి ప్రతిష్ఠాపనకు గ్రామస్తులతో పాటు అన్ని కుల సంఘాలు సహకరించాలని సర్పంచ్ కర్ణకంటి స్వప్న వెంకటేష్, ఎంపీటీసీ పాశం శిరీషసురేష్ కోరారు. మండలంలోని నష్కల్‌లో ఆదివారం అన్ని కుల సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు.

మంత్రికి ఆహ్వానం

పాలకుర్తి: మల్లంపల్లిలో నిర్మితమైన షిరిడీ సాయిబాబా మందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపన, ఆలయ ప్రారంభానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆహ్వానించారు. ఆదివారం ఆయనను కలిసిన ఆలయ నిర్వాహకులకు మంత్రి రూ.50 వేలు అందజేశారు. ఈ నెల 21 నుంచి 23 వరకు ఆలయానికి సంబంధించిన ప్రారంభ కార్యక్రమాలు ఉంటాయని వారు మంత్రిని ఆహ్వానించారు. ఆలయ నిత్య నిర్మలానంద డాక్టర్ చంద్రమౌళి, వెంకన్న, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

యువజన సంఘం నూతన కార్యవర్గం

లింగాలఘణపురం: మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎడ్ల యాకుబ్, ఉపాధ్యక్షుడిగా ఒద్ది కుమార్, కార్యదర్శిగా బోయిని వెంకటేశ్, గౌరవ అధ్యక్షునిగా ఎడ్ల రాజు, సభ్యులుగా నాగరాజు, అశోక్‌లను ఎన్నుకున్నారు.

నియామకం


ఫిరోజ్

బచ్చన్నపేట: బీఆర్‌ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్‌గా మండలంలోని పోచన్నపేటకు చెందిన ఎండీ ఫిరోజ్‌ను నియమించారు. ఈమేరకు ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకుల సలహాలతో నాయకులను, కార్యకర్తలను అందరిని కలుపుకుంటూ పార్టీ అభివృద్ధికి పాటు పడుతానని తెలిపారు.

కడియం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

చిల్పూరు: గ్రామాభివృద్ధికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి రూ. 50 లక్షల నిధులు మంజూరు చేయడం అభినందనీయమని ఎంపీటీసీ మారేపల్లి లలితశ్యాంకుమార్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని రాజవరంలో ఆదివారం కడియం శ్రీహరి ఫ్లెక్సీకి ఎంపీటీసీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఉప సర్పంచ్ కన్నెబోయిన సంతోష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి


కొడకండ్ల: టీఎస్‌ఆర్‌ఎస్‌లో పిచ్చి మొక్కలు తొలగిస్తున్న సిబ్బంది


బచ్చన్నపేట: ప్రతిజ్ఞ చేస్తున్న సీడీపీఓ రమాదేవి తదితరులు


చిల్పూరు: శ్రమదానంలో కృష్ణారెడ్డి


నర్మెట: పిచ్చిమొక్కలు తొలగిస్తున్న సర్పంచ్, జీపీ సిబ్బంది


నర్మెట: పీహెచ్‌సీలో స్వచ్ఛతా హీ సేవాలో వైద్యాధికారి కిశోర్


జఫర్‌గఢ్ : ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


స్టేషన్‌ఘన్‌పూర్: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది

కొడకండ్ల: వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా వ్యాధులు దరిచేరకుండా జాగ్రత్త వహించవచ్చని ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ యాకయ్య, సర్పంచ్ మధుసూదన్, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని టీఎస్‌ఆర్‌ఎస్, పీహెచ్‌సీ ఆవరణల్లో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలైన పల్లెలు సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రతతో పాటు హరిత శోభ వెల్లివిరుస్తుందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖ సిబ్బంది, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్, కార్యదర్శి శ్రీనివాస్, జక్కుల విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'స్వచ్ఛతా హీ సేవా'

స్టేషన్‌ఘన్‌పూర్: దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా డివిజన్‌కేంద్రంలో ఎస్‌బీఐ, యూబీఐ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో గంట పాటు శ్రమదానం చేపట్టారు. స్థానిక శివాజీ చౌక్ వద్ద ఎస్‌బీఐ మేనేజర్ శేఖర్ బాబు, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల వద్ద యూబీఐ బ్యాంకు మేనేజర్ నవీన్ ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టారు. సీఎఫ్‌ఎల్ కౌన్సిలర్స్ నాగబండి సంతోష్, నీల రాకేష్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు: స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. వంగాలపల్లి, చిన్నపెండ్యాల, నష్కల్, రాజవరం, చిల్పూరు, మల్కాపూర్, కొండాపూర్, లింగంపల్లి, పల్లగుట్ట తదితర గ్రామాల్లో చేపట్టిన శ్రమదానంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు పాల్గొని శ్రమదానం చేశారు. మామిడాల లింగారెడ్డి, ఉద్దెమారి రాజ్‌కుమార్, అరూరి ప్రణీతప్రదీప్, కర్ణకంటి స్వప్నవెంకటేష్, మారేపల్లి తిరుమల, కొంగరి రవి, లొడెం రజితరవీందర్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలు శ్రమదానం చేశారు. వీధులను శుభ్రం చేశారు. మండల కేంద్రంలో ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, ఎంపీడీఓ సురేందర్, ఎంపీఓ మల్లికార్జున్, ఏపీఎం శంకరయ్య తదితరులు పాల్గొని ఎంపీడీఓ, తహసీల్దార్, ఐకేపీ కార్యాలయాల పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా గుమ్మడవెల్లి, జీడికల్ గ్రామాల్లో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి శ్రమదానంలో పాల్గొన్నారు. సర్పంచ్ శ్రీపాల్‌రెడ్డి, పరకాల రాజు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసు, నాయకులు విజయ్‌భాస్కర్, శ్రీనివాసురెడ్డి, ఆంజనేయులు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని రఘునాథ్‌పల్లి, జఫర్‌గఢ్ తదితర గ్రామాల్లో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి పెద్దిరెడ్డితో పాటు వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నర్మెట: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి కిశోర్, సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో, పీహెచ్‌సీలో పిచ్చిమొక్కలను, చెత్తా చేదారాన్ని తొలగించి మాట్లాడారు. చెత్తను రోడ్లపై, మురుగు కాల్వలలో వేయకుండా చెత్త ట్రాక్టర్‌లోనే వేయాలని అన్నారు. కార్యదర్శి కందకట్ల శ్రీదర్, వార్డు సభ్యులు పొన్నం బాలకృష్ణ, ముక్కెర మహేందర్, తీగుళ్ల అండాలు, స్టాఫ్ నర్సు సామ్రాజ్యం, శ్రీలత, హెచ్‌ఎస్ పద్మావతి, ఏఎన్‌ఎంలు కరుణ, విజయశాంతి, ఆశలు, పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెలను శుభ్రంగా ఉంచాలి

బచ్చన్నపేట: పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. అప్పుడే గ్రామస్తులు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ రమాదేవి అన్నారు. మండలంలోని రామచంద్రాపూర్‌లో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు ఇంటిలోని చెత్తను ఆరు బయట వేయకుండా జీపీ ట్రాక్టర్లలో వేయాలన్నారు. సర్పంచ్ సుంకె లక్ష్మి, పంచాయితీ కార్యదర్శి, ఆశాలు, అంగన్‌వాడీలు పలువురు పాల్గొన్నారు.

శ్రమదానం

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రమదానం చేశారు. గ్రామస్తులు స్వచ్ఛందగా పాల్గొని ముందుగా ర్యాలీలను నిర్వహించారు. అనంతరం పలు వీధుల్లో చెత్తా చెదారాన్ని తొలగించి ప్రతిజ్ఞ చేశారు. గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన సుద్దాల యాదమ్మ ఇటీవల గుండె పోటుతో మరణించిన విషయం విదితమే. కాంగ్రెస్ నాయకులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. శ్రీనివాస్, నరేష్, నరేష్, నాగరాజు పాల్గొన్నారు.

కొడవటూర్‌లో..

బచ్చన్నపేట: కొడవటూర్ గ్రామానికి చెందిన చెట్టె ఐలమ్మ మృతి చెందింది. కాగా, ఆదివారం సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిరూ.10 వేల ఆర్థికసాయం అందించారు. కరుణాకర్, అయిలయ్య, రాములు, సిద్దయ్య, మల్లయ్య ఉన్నారు.

బండా ప్రకాశ్‌ను కలిసిన ముదిరాజ్‌లు

జఫర్‌గఢ్: మండలంలోని కోనాయిచలం గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, సర్పంచ్ సొంటిరెడ్డి సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బండా ప్రకాశ్‌ను హనుమకొండలోని తన నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోనాయిచలం ముదిరాజ్ కమ్యూనిటీహాల్‌కు నిధులు మంజూరు చేయాలని కోరగా.. ఎమ్మెల్సీ స్పందించి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నర్మెట: ప్రతీ కార్యకర్త బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేసి తెలంగాణాలో కాషాయ జెండా ఎగురవేయాలని బూత్‌సంపర్క్ అభియాన్ ఇంచార్జ్ యుగంధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించిన పార్టీ మండల కమిటీ, శక్తి కేంద్ర ఇన్‌చార్జీల, బూత్ అధ్యక్షుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. జిల్లా కార్యదర్శి సాక్కం అనిల్ కుమార్, మండల కార్యదర్శి ధరావత్ వినోద్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోలు రాజు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు నాగేశ్వర్, నారాయణరెడ్డి, రాజు, రాజు, సంతోష్, నర్సింహ, రాజు, సంపత్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం


మాట్లాడుతున్న సోమయ్య

పాలకుర్తి టౌన్: ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని బీఆర్‌ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పెద్దగాని సోమయ్య అన్నారు. ఆదివారం మండల కార్యాలయంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమవేశం ఆయన మాట్లాడారు. నిరుద్యోగ భృతి, పేదల డబుల్ బెడ్రూంలు, గ్రూప్-1 పేపర్ లీకేజీలతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పతనం ప్రారంభమైందన్నారు. ప్రధాని మోదీ నేటి వరకు సుమారు రూ. 9లక్షల కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, నాయకులు కోటేశ్వర్, పల్లె కుమార్, మారం రవికుమార్, దుంపల సంపత్, నిరంజన్ రెడ్డి, నవీన్, సంతోష్, శివ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు భరోసా

జనగామ రూరల్: ప్రభుత్వం అందించే సీఎంఆర్‌ఎఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతో భరోసా ఇస్తుందని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. ఆదివారం మండలంలోని చీటకోడూర్ గ్రామానికి చెందిన గందమల్ల ఎల్లేష్ కూతురు మౌనిక కంటి సంబంధిత వ్యాధితో నిమ్స్‌లో చేరింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ .. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వివరించగా తక్షణం స్పందించి సీఎంతో మాట్లాడి రూ.2.50 లక్షల చెక్కును మంజూరు చేయించి వారికి అందజేశారు. నాయకులు ప్రసాద్, సింగపూరి ప్రశాంత్, శేఖర్, ఉదయ్, నందకిషోర్ పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎంపీపీ కళింగరాజు

మూడోసారి కేసీఆరే ముఖ్యమంత్రి


ఫోన్‌లో ఈఈతో మాట్లాడుతున్న ముత్తిరెడ్డి

నర్మెట: ప్రజలు బీఆర్‌ఎస్‌కే బ్రహ్మరథం పడుతున్నారని మూడోసారి కేసీఆరే ముఖ్యమంత్రిగా హ్యాట్రిక్ సాధిస్తారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. బచ్చన్నపేట నుంచి నర్మెట మీదుగా జనగామ వెళ్తూ.. స్థానిక చౌరస్తాలో ఆదివారం అయన కాసేపు ఆగారు. స్థానిక నాయకులు, ప్రజలతో మాట్లాడి.. ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. కేంద్రం అడ్డుపడినా కేసీఆర్ పలు సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని రైతులకు ఉచిత విద్యుత్, పలు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలన్నారు. తాను కేసీఆర్, కేటీఆర్ అడుగుజాడల్లో, ప్రజా సేవలోనే ఉంటానని ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పేర్కొన్నారు. గానుగుపహాడ్ కల్వర్టుకు తాత్కాలిక పైపులు వేసి వాహనాల రాకపోకలకు అనువుగా మరమ్మతులు చేయాలని ఆర్‌అండ్‌బీ ఈఈ హుస్సేన్‌కు ఫోన్ ద్వారా సూచించారు. ఆయన వెంట పార్టీ మండల కో-ఆర్డినేటర్ నీరటి సుధాకర్, మాజీ సర్పంచ్ నాగంపల్లి శ్రీనివాస్, నాయకులు బెడదం సుధాకర్, గోపగోని యాదగిరి, శ్రీదర్, స్వామి, శోభన్‌బాబు, రవి, అంజయ్య, చంద్రకాంతం, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'పట్టించుకోని ఎమ్మెల్యే'

బచ్చన్నపేట: కొడవటూరులో స్వయంభూ సిద్ధేశ్వరాలయ కమిటీ నియామకం లేక నాలుగేళ్లు అవుతోందని.. బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సిద్దేశ్వర స్వామి దేవాలయ పాత కమిటీ కాలపరిమితి ముగిసిందని, ఆ సమయంలో నూతన కమిటీని నియమించాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి పలుమార్లు విన్నవించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిన ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ మండల కో-ఆర్డినేటర్‌ను స్వార్థ రాజకీయాల కోసమే నియమించారని దుయ్యబట్టారు. రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి పని చేస్తున్న కార్యకర్తలను, నాయకులను వదిలి కేవలం ఎమ్మెల్యే సొంత నిర్ణయం తీసుకోవడంలో ఆంతర్యమేమిటో అని ప్రశ్నించారు. స్వార్థ రాజకీయాలు చేస్తున్న నాయకులకు రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఖిలాషాపూర్‌ను మండలంగా ప్రకటించాలి

రఘునాథపల్లి: ఘన చరిత్ర గల సర్వాయి పాపన్న ఏలిన ఖిలాషాపూర్‌ను నూతన మండలంగా ప్రకటించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఆదివారం బస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహం ముందు జేఏసీ ఆధ్వర్యంలో గ్రామాన్ని మండలం చేయాలని ఆందోళన చేశారు. మండలం చేయాలని పలుమార్లు పాలకులు, ఉన్నతాధికారులకు విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పరిపాలన సౌలభ్యం కోసం అన్ని సౌకర్యాలు గల ఖిలాషాపూర్‌ను నూతన మండలంగా ప్రకటించాలని, లేని పక్షంలో చుట్టు పక్కల గ్రామాల ప్రజలతో కలిసి ఉద్యమం చేపడుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు శాగ కైలాసం, దొంగ మహిపాల్‌రెడ్డి, కొడిదేటి శంకర్, నక్క సుదర్శనం, శాగ శ్రీను, గజ్జివీరవజ్రయ్య, శివరాత్రి సిద్దులు, సుధాకర్, లక్ష్మీనర్సయ్య, చంద్రమౌళి, యాదగిరి, రాజు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

మెగా వైద్యశిబిరం

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో ఆరాధ్య డయాగ్నోస్టిక్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్, జెడ్పీటీసీ పస్నూరి శ్రీనివాస్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి, డాక్టర్ చిలుకమారి భరత్ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలోఎస్సై తాళ్ల శ్రీకాంత్, డయాగ్నోస్టిక్స్ ఎండీ చిలుకమారి నాగేశ్వర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ముస్కు రాంబాబు, సర్పంచ్ వీరమనేని యాకంతరావు పాల్గొన్నారు.

నివాళి

రఘునాథపల్లి: మండలంలోని లక్ష్మీతండాకు చెందిన బానోత్ జగ్గయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, లింగాల జోగారెడ్డి, హయతలీ, షబ్బీర్‌అలీ, అల్లిబిల్లి కృష్ణ, పోకల శ్రీనివాస్,. చింత నరేష్, మేడిపెల్లి నరేష్, కొత్తపల్లి కిరణ్, బీమ్లానాయక్, కిషోర్, ఆనంద్ పాల్గొన్నారు.

వయోవృద్ధులను గౌరవించాలి


బచ్చన్నపేట: వృద్ధులను సన్మానించిన తహసీల్దార్ విశాలాక్షి

బచ్చన్నపేట: వయో వృద్ధులను గౌరవించాలని, వారి సలహాలు సూచనలను తప్పకుండా పాటించాలని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఐలు భగత్ రెడ్డి, ఆంద్రయ్య, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

సన్మానం

చిల్పూరు: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని తహశీల్‌లో 80 ఏళ్లు దాటి పింఛన్ తీసుకుంటున్న వృద్ధులను సన్మానించారు. ఈ సందర్భంగా డీటీ విమల మాట్లాడుతూ నూతనంగా ఓటు హక్కు వచ్చిన వారికి ఓటు హక్కుపై సన్మాన గ్రహీతలతో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఆర్ఐ కల్వల శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

ఓటు వజ్రాయుధంలాంటిది

కొడకండ్ల: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని తహసీల్దార్ అంజయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సీనియర్, కొత్త ఓటర్లను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటు హక్కు ప్రాముఖ్యతపై యువత అవగాహన కలిగి ఉండాలని, ఓటు విలువను యువత తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కోల చంద్రమోహన్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: ప్రజాస్వామ్యదేశంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని తహసీల్దార్ మహేందర్ పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో సీనియర్ ఓటర్లు, కొత్త ఓటర్లకు సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలన్నారు. ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, సర్పంచ్ బల్లెపు నర్సింగరావు, ఆర్ఐ అనిల్, అంగన్‌వాడీ, ఆశవర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టెం'డర్'

- జీడికల్-కళ్లెం రోడ్డు పనులకు మోక్షమెప్పుడో?
- ఐదుసార్లు పిలిచినా కాంట్రాక్టర్ల అనాసక్తి
- మరో నెలలో వీరాచల జాతర


గుంతలమయమైన జీడికల్-కళ్లెం రోడ్డు

లింగాల ఘణపురం : మండలంలోని జీడికల్-కళ్లెం రోడ్డు మరమ్మతుకు టెండర్ వేయాలంటే కాంట్రాక్టర్లు భయపడుతున్నట్లు కనపడుతోంది. ప్రభుత్వం గతేడాది రూ.2.60 కోట్లు మంజూరు చేసినా పనులు చేపట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. మరో నెల రోజుల్లో జీడికల్ వీరాచల రామచంద్రస్వామి జాతర జరగనుండగా భక్తులకు తిప్పలు తప్పేలా లేదు.

జీడికల్ నుంచి కళ్లెం కమాన్ వరకు 13.750 కిలోమీటర్ల మేరకు రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం గతేడాది రూ.2.60 కోట్లు మంజూరు చేసింది. అధికారులు ఇప్పటివరకు ఐదుసార్లు టెండర్లు ఆహ్వానించారు. ఆ నిధులు సరిపోవంటూ కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదు. రోడ్డంతా ఏడాదికేడాది గుంతలమయమౌతోంది. ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన జీడికల్ వీరాచల రామచంద్రస్వామి జాతర నవంబర్‌లో ప్రారంభం కానుంది. నెలరోజులపాటు జరిగే జాతరకు జిల్లా నుంచే కాకుండా ఇతర పలు ప్రాంతాల నుంచి భక్తులు రావడం పరిపాటి. ముఖ్యంగా జనగామ నుంచి కళ్లెం, సిరిపురం మీదుగా జీడికల్ వీరాచల రామచంద్రస్వామి ఆలయానికి జనం చేరుకుంటారు. ఈ నేపథ్యంలో భక్తులు కూడా ఇబ్బందులు పడే దుస్థితి కనపడుతోంది. అంతేకాకుండా జనగామ పట్టణానికి వెళ్లే జీడికల్, సిరిపురం, కళ్లెం గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే రెండు, మూడు సార్లు కళ్లెం ఆటో డ్రైవర్లు రోడ్డుపై పడిన గుంతలను సొంత డబ్బులతో మట్టి పోయించి పూడ్చారు. వర్షాలు కురిస్తే రోడ్డు మరింత దయనీయంగా తయారవుతోంది. అనేకసార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదన్న వ్యాఖ్యలు వినవస్తున్నాయి.

కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు..

జీడికల్-కళ్లెం రోడ్డు మరమ్మతుకు గతేడాది ప్రభుత్వం రూ.2.60 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటివరకు ఐదుసార్లు టెండర్లు పిలిచినా నిధులు సరిపోవంటూ కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా చొరవ తీసుకుంటా. నవంబర్‌లో జరగనున్న వీరాచల రామచంద్రస్వామి జాతరలోగా మరమ్మతు పనులు జరిగేలా ప్రయత్నిస్తాం.

– సతీశ్, స్పెషల్ ఏఈ

రెండుసార్లు మట్టి పోసుకున్నాం

రోడ్డంతా గుంతలమయమైంది. ఇప్పటివరకు రెండుసార్లు సొంత డబ్బులతో మట్టి పోయించాం. వర్షం కురవగానే మళ్లీ గుంతలు ఎక్కువౌతున్నాయి. ఆటోలో ప్రయాణికులను తీసుకెళ్లాలంటే భయంగా ఉంది. ఆటోలు పరిస్థితి, ప్రయాణికుల ప్రాణాలు మనసులో పెట్టుకుని జాగ్రత్తగా నడపాల్సి వస్తోంది. ఇకనైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పనులు జరిగేలా చూడాలి.

– రాంబాబు, ఆటోడ్రైవర్ కళ్లెం

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

దేవరుప్పుల: దేవరుప్పుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1985-86 పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వారంతా చిన్నపిల్లలుగా మారి అల్లరి చేశారు. కష్టసుఖాలను పంచుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో మారేపల్లి నరేంద్రచారి, నల్ల యాదగిరి, ముసలి వేణుగోపాల్‌రెడ్డి, జక్కి నర్సయ్య, బబ్బూరి బాలరాజు, యాసోజు కుమారస్వామి, పసునూరి శ్రీనివాస్, జక్కి అరుణ, విద్యారాణి, మంజుల, రామతార తదితరులు తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: మండలంలోని కోమళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2000-01 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన ఆనాటి బాల్య స్నేహితులు మళ్లీ కలుసుకున్నారు. పలు జిల్లాల్లో ఉన్న బాల్య స్నేహితులు అదే పాఠశాలకు ఆదివారం చేరుకొని సమ్మేళన కార్యక్రమం చేపట్టారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వరూప, స్వప్న, రజియా, స్వప్నప్రియ, సతీష్, అశోక్, కుమారస్వామి, యాకుబ్‌పాషా, శ్రీనివాస్, మల్లేష్, రామకృష్ణ, కృష్ణ, యాదగిరి, మల్లారెడ్డి, మహేందర్, సదానందం, బక్క రాజు పాల్గొన్నారు.


దేవరుప్పుల: నాటి గురువులతో పూర్వ విద్యార్థులు


రఘునాథపల్లి: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు